

# రూ.25 లక్షలకే ఫ్లాటు

ఎగ్జిక్యూటివ్ పార్క్' నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి.. కొనుగోలుదారులకు అప్పగించిన గిరిధారి కన్‌స్ట్రక్షన్స్.. తాజాగా సరికొత్త ప్రాజెక్టును ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో.. ప్రాజెక్టు విశేషాల్ని సంస్థ ఎండీ ఇంద్రసేనారెడ్డి వివరించారు. సారాంశం ఆయన మాటల్లోనే..

"**మా**ర్కెట్లో ఏయే ఫ్లాట్లకు గిరాకీ ఉందనే విషయంపై పక్కాగా అధ్యయనం చేశాం. మా సర్వేలో.. అప్పా జంక్షన్ చుట్టుపక్కల ప్రాంతాలు విశేషంగా అభివృద్ధి చెందుతున్నాయని అర్థమైంది. అటు మాదాపూర్, గచ్చిబౌలిలో పని చేసే ఐటీ నిపుణులు.. ఇటు నగరంలోని ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు.. బండ్లగూడ, కిస్మత్‌పూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిసింది. కాకపోతే ఆధునిక సదుపాయాలతో బాటు అందుబాటు ధరలో ఉన్న ఫ్లాట్లు గల ప్రాజెక్టుల పెద్దగా లేవనే చెప్పొచ్చు. ఈ కొరతను తీర్చడానికే మేం 'ఐసోలా' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ఎకరానికి పైగా విస్తీర్ణంలో వచ్చే ఫ్లాట్ల సంఖ్య.. 100. 1100 చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టే.. రెండు పడక గదుల ఫ్లాట్ ధర రూ.25 లక్షలుగా నిర్ణయించాం. 1500 చ.అ. మూడు పడక గదుల ఫ్లాట్ రేటు.. రూ.35 లక్షలు. 24 నెలల్లో పూర్తి చేసి.. కొనుగోలుదారులకు అందజేస్తాం."